జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

సోమవారం | 21 | సెప్టెంబర్ | 2026 • పేజీలు : 3




# ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశాన్ని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జి ఖాలీద్ అహ్మద్, జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , ఖమ్మం అర్బన్ డీసీసీ అధ్యక్షులు నాగెండ్ల దీపక్ చౌదరి, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జి వెంకటేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా




- బోనకల్ లో ప్రైవేటు వ్యక్తుల ద్వారా జోరుగా సాగుతున్న బ్లాక్ గ్యాస్ దందా
- చర్యలు తీసుకోవడంలో అధికారుల విఫలం
- బ్లాక్ గ్యాస్ దందాను అరికట్టలేరా.?
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- వార్త కథనాలు వచ్చిన స్పందించని అధికారులు
- అధికారుల మౌనానికి గల కారణాలేమిటి.?
- గ్యాస్ దందాపై అసలు ఏం జరుగుతుంది.?
- సివిల్ సప్లై అధికారుల తీరుపై పలు అనుమానాలు.?

# బ్లాక్ గ్యాస్ దందాపై... అధికారుల మౌనం ఎందుకు..?

**బోనకల్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో ప్రైవేటు వ్యక్తుల ద్వారా జోరుగా సాగుతున్న బ్లాక్ గ్యాస్ దందాపై పట్టించుకోకుండా అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారు. అధికారుల మౌనం పై మండల ప్రజల్లో చర్చలు జరుగుతున్నాయి. బోనకల్ లో ఇంత జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు మాత్రం మాకెందుకులే అన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది.? అలాంటి వ్యక్తులపై బాధ్యతగల అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. బ్లాక్ గ్యాస్ దందా అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా ఉండడం పట్ల అధికారుల తీరుపై మండల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అండదండలతోనే బోనకల్ లో ప్రైవేట్ వ్యక్తులు బ్లాక్‌లో అక్రమ గ్యాస్ సిలిండర్లు అమ్మకాలు జరుగుతున్నట్లు బోనకల్ మండల కేంద్రంలో బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. వార్త కథనాలు వచ్చిన చూసి చూడనట్లుగా ఉండడం పై అధికారుల పనితీరుపై జోరుగా విమర్శలు వస్తున్నాయి. ప్రైవేట్ వ్యక్తులు అమాయకులను మాయ మాటలతో నమ్మబలికించి వారి వద్ద నుంచి గ్యాస్ పుస్తకాలు వసూలు చేసుకుని ప్రతిరోజు అక్రమ గ్యాస్ దందా కొనసాగిస్తుంటే మండల కేంద్రంలో ఉన్న అధికారులు అన్ని తెలిసి

మిగతా 2 లో...

# న్యూరో సర్జన్ డాక్టర్ కసుకుర్తి జగదీష్ అకాల మృతి సమాజానికి తీరని లోటు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సామాన్య కుటుంబంలో జన్మించి ఉన్నత శిఖరాలను అధిరోహించిన ప్రతిభావంతుడు: అత్యంత సామాన్యమైన నేపథ్యం నుండి వచ్చి, స్వయం కృషితో చదువుకుని,అంచలంచెలుగా ఎదుగుతూ వైద్య రంగంలో న్యూరో సర్జన్‌గా ప్రత్యేక గుర్తింపు పొందారు.

**తక్కువ వయస్సులోనే అసాధారణ బాధ్యతలు:**
అత్యంత చిన్న వయస్సులోనే క్లిష్టమైన నరాల శస్త్రచికిత్సలలో ప్రావీణ్యం సంపాదించి, ఎన్నో రకాల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు.

**బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి:**
వైద్యాన్ని కేవలం వృత్తిగా కాకుండా సేవా దృక్పథంతో చూస్తూ, పేద, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చారు.

**రూపాయి ఆశించని మానవతా వాది:**
ఆపదలో ఉన్న పేద రోగులకు ఉచితంగా,తక్కువ ఖర్చుతో ప్రాణరక్షణ కలిగించే వైద్యం అందించి అపారమైన అభిమానాన్ని సంపాదించుకున్నారు.

**ప్రజల కన్నీటి నివాళులు:**
ఆయన అకాల మరణ వార్త విన్న ప్రజలు, అభిమానులు,రోగులు తీవ్ర దిగ్భ్రాంతికి గురై కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు.

**వైద్య రంగానికి పూడ్చలేని లోటు:**
జగదీష్ వంటి దయాగుణం

మిగతా 2 లో...

# మంగాపురం కు మరో మూడు రోజులు ఇవ్వాల్సిందే....!

- రైతుల కోరిక మేరకు సీఈ ఆదేశాలతో కాలువ సందర్శన
- ఆయకట్టు చివరలో ఉన్నాం...మా మీద దయచూపండి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి:** మంగాపురం-19 మేజర్ కు మరో మూడు రోజులు నిరంతరం నీటిని సరఫరా చేయాలని మేజర్ చివర ఆయకట్టు రైతులు డిమాండ్ చేశారు. మంగాపురం మేజర్ కాలువ కు నీటి సరఫరా తగ్గటంతో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి ఆదివారం నీటి పారుదల శాఖ సీఈ వాసంతి కి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. స్పందించిన సీఈ మధిర సబ్ డివిజన్ నీటిపారుదల శాఖ ఈఈ మధు ను క్షేత్ర స్థాయికెళ్లి కాలువ నీటి ప్రవాహం ను పరిశీలించాలని ఆదేశించారు. ఈ మేరకు కాలువ ను సందర్శించారు. రైతుల వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మంగాపురం మేజర్ కాలువ కు నిరంతరం మరో మూడు రోజులు. నీటిని సరఫరా చేస్తే కొంత మేరకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉంటుందని పేర్కొన్నారు. అధికారులు కాలువ ను బంద్ చేయకుండా 500 క్యూసెకుల నీటిని విడుదల చేయాలని కోరారు. అదే విధంగా కాలువ పై బ్రిడ్జి శిథిలావస్థలో ఉందని... శాశ్వత వంతెన ను నిర్మించాలని రాధాకృష్ణమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో మధిర సబ్ డివిజన్ డీఈఈ రాంబాబు, ఏఈ లు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి కిసాన్ మోర్చా నిరంతర పోరాటం

- రైతాంగానికి అండగా నిలిచి, ప్రతి రైతు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి
- ఫసల్ బీమా యోజనను తక్షణమే అమలు చేయాలి: బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు



**వేంసూరు, సెప్టెంబర్ 20:ప్రజా జ్యోతి** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఖమ్మం జిల్లా పదాధికారుల సమావేశం ఈరోజు వేంసూరు మండలం పల్లెవాడ గ్రామంలోని బీజేపీ సీనియర్ నాయకులు దొడ్డపనేని కృష్ణయ్య వ్యవసాయ క్షేత్రంలో కిసాన్ మోర్చా

మిగతా 2 లో...

## శివపార్వతి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

- ప్రారంభించిన సర్పంచ్ బానోతు జ్యోతి కొండ



**బోనకల్, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి) :** బోనకల్ గ్రామంలోని విశాలాక్షి కిరాణం సమీపంలో శివపార్వతి యూత్ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినాయక నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, భక్తులకు అన్నదానం చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. భక్తులకు అన్నం పెట్టడం గొప్ప సేవా కార్యక్రమమని, శివపార్వతి యూత్ సభ్యులు ఐక్యంగా ముందుకు వచ్చి అన్నదానం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.అన్నదాన కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అలాగే పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇకనుంచి మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యూత్ సభ్యులకు సూచించారు. భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, శివపార్వతి యూత్ సభ్యులు ముక్కాని కిషోర్, ముక్కని బుజ్జి, మరీదు శివకృష్ణ, మల్లెల వెంకటకృష్ణ, మీరా మేస్త్రి, షేక్ పెద్ద మీరా, నర్రెడ్ల వెంకటి, షేక్ నాగుల్ మీరా, జంపాల సాంబ, జంపాల నరసింహారావు, బాదావత్ గంగు ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## న్యూరో సర్జన్ డాక్టర్ కసుకుర్తి జగదీష్ అకాల మృతి సమాజానికి తీరని లోటు

(మొదటి పేజీ తరువాయి...)

అంకితభావం కలిగిన యువ డాక్టర్‌ను కోల్పోవడం సమాజానికి, ముఖ్యంగా వైద్య రంగానికి కోలుకోలేని దెబ్బ.ఆశయాలను కొనసాగించడమే

**నిజమైన నివాళి:**

డాక్టర్ కసుకుర్తి జగదీష్ అందించిన సేవలు, ఆయన నింపిన ఆశల కిరణాలు ఎప్పటికీ చిరస్మరణీయం. ఆయన చూపిన సేవా మార్గంలో నడవడమే మనం ఆయనకర్పించే నిజమైన అంజలి.జగదీష్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ,శోకసంద్రంలో ఉన్న ఆయన కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి కిసాన్ మోర్చా నిరంతర పోరాటం

(మొదటి పేజీ తరువాయి...)

ఖమ్మం జిల్లా అధ్యక్షులు నరుకుళ్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవీ రమేష్, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, నున్న రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా విస్తృత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి, నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నియామక పత్రాలను అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కిసాన్ మోర్చా నాయకులను జిల్లా నాయకులు అభినందించారు.

**రైతాంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి....**

సమావేశంలో నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రైతు విభాగమైన కిసాన్ మోర్చా రైతాంగానికి మరింత చేరువ కావాలని అన్నారు. గ్రామస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం అధికారులను, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.రైతుల సమస్యలను కేవలం రాజకీయ అంశంగా కాకుండా, రైతుల జీవనాధారానికి సంబంధించిన అంశాలుగా పరిగణించి, ప్రతి సమస్య పరిష్కారానికి కిసాన్ మోర్చా నాయకులు కృషి చేయాలని సూచించారు.



**ప్రభుత్వం ముందు ప్రధాన డిమాండ్లు....**

పంట నష్టపరిహారం: ఎండలు, వాతావరణ పరిస్థితుల ప్రభావంతో పంటలు దెబ్బతింటున్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేసి తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

సీతారామ ప్రాజెక్టు నీరు: సీతారామ ప్రాజెక్టు ద్వారా ఆయకట్టు ప్రాంతాలకు సకాలంలో సాగునీరు అందించి, ఎండిపోతున్న పంటలను కాపాడాలని కోరారు.

సిరిపురం మేజర్ కాలువ: తల్లాడ మండలంలోని సిరిపురం మేజర్ కాలువ ద్వారా సాగునీరు అందే ప్రాంతాల్లో పంటలకు నీటి కొరత లేకుండా తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఫసల్ బీమా యోజన: రైతులకు పంట బీమా రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని నాయకులు పేర్కొన్నారు. తక్షణమే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను సమర్థవంతంగా అమలు చేసి రైతాంగానికి పంట బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

రైతు భరోసా: అర్హులైన రైతులకు రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి, సకాలంలో ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

రైతు సమస్యల పరిష్కారం: విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పంటల బీమా, పంట నష్టపరిహారం, గిట్టుబాటు ధర తదితర సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి రైతులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు.

**రైతుల పక్షాన కిసాన్ మోర్చా....**

రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కిసాన్ మోర్చా జిల్లా, మండల, గ్రామ స్థాయిలో మరింత విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని నాయకులు తెలిపారు. రైతులకు ఏ సమస్య వచ్చినా వారి పక్షాన నిలబడి, సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.నూతనంగా ఏర్పడిన జిల్లా కిసాన్ మోర్చా కమిటీ సభ్యులందరికీ నాయకులు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఖమ్మం జిల్లాలో కిసాన్ మోర్చాను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ వి రమేష్,నున్న రవికుమార్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, జిల్లాఉపాధ్యక్షులు మున్నా మిశ్రా,జిల్లా కార్యదర్శి పాలా నాగ సురేందర్ రెడ్డి, వేంసూరు మండల అధ్యక్షుల ప్రభాకర్ రెడ్డి ,పసుపులేటి సుబ్బారావు, సాలి శివకృష్ణ ,మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకట రెడ్డి , బీజేపీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు చీకటి వసంతరావు , భాజపా నాయకులు పడగల మధుసూదనరావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్ ,సీనియర్ నాయకులు దొడ్డపనేని కృష్ణయ్య,భీమిరెడ్డి బాలకృష్ణ రెడ్డి, చల్లా అప్పిరెడ్డి ,తుమ్మూరు చంద్రమోహన్ రెడ్డి,మదిరాజు శ్రీనివాసరావు,మావూరి రఘునాదరెడ్డి కిసాన్ మోర్చా సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు,వల్లబునేని పుల్లయ్య,,కిసాన్ మోర్చా పదాధికారులు , నూతన కమిటీ సభ్యులు,మండెపూడి వీర నాగేశ్వరరావు, ఆపతి వెంకటరామారావు,గోర్ల శ్రవణ్ కుమార్ రెడ్డి , బీజేపీ నాయకులు, రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

(మొదటి పేజీ తరువాయి...)

యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం,యువతను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం,రాబోయే కార్యక్రమాలపై కార్యవర్గ సభ్యులతో చర్చించారు.యువత సమస్యలపై నిరంతరం పోరాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అంజనీ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్, బెజ్జం బాలగంగాధర్,బానోత్ కోటేష్,ఆదర్శ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బెల్లంకొండ శరత్,బిచ్చల అన్వేష్,బాలరాజు, అసెంబ్లీ ఉపాధ్యక్షులు అంబటి ఈశ్వర్,జంగం రాజేష్, సన్నీ యాదవ్,కిట్టు, మండల అధ్యక్షులు ముత్తారావు,జనప్రియ కుమార్,నిమ్మల నాగేశ్వరరావు,దొడ్డ వేణు,యడవల్లి నాగరాజు,దుడిమెట్ల వెంకట్,కూన వీరారెడ్డి,హృదయ్ కిరణ్, బెల్లం సాయితేజ,యడ్లపల్లి తరుణ్,సందీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితర యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బ్లాక్ గ్యాస్ దందాపై అధికారుల మౌనం ఎందుకు..?

(మొదటి పేజీ తరువాయి...)

కూడా ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇంత వ్యవహారం జరుగుతున్న వరుస కథనాలు వస్తున్న అధికారులు మాత్రం ఏమి పట్టనట్లుగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇదంతా అధికారులకు తెలిసే జరుగుతుందా.? లేక మాకెందుకులే అని మౌనంగా ఉంటున్నారా.? లేదా బ్లాక్ లో గ్యాస్ దందా కొనసాగిస్తున్న వ్యక్తులతో కుమ్మక్కయ్యారా.? ఈ బ్లాక్ గ్యాస్ దందా ఎక్కడో కొనసాగుతుంది అనుకుంటే అనుకోవచ్చు. బోనకల్ మండల కేంద్రంలో అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలు ఉండి కూడా భారీ ఎత్తున బ్లాక్ గ్యాస్ దందా జరుగుతుందని తెలిసి కూడా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో .. ఎందుకు మౌనం పాటిస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. లేక అక్రమ గ్యాస్ దందా కొనసాగిస్తున్న అక్రమార్కులకు అధికారులు ఆసరాగా నిలుస్తున్నారా అనేది ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. అసలు మండల కేంద్రంలో ఏం జరుగుతుందో ఆయా శాఖల అధికారులకు పట్టదా.? ముఖ్యంగా చెప్పాల్సింది ఏమిటంటే బ్లాక్ గ్యాస్ దందా కొనసాగిస్తున్న వ్యక్తులు బ్లాక్ లో గ్యాస్ దందా కొనసాగించడమే కాకుండా తెచ్చిన ఒక్కొక్క



గ్యాస్ సిలిండర్ నుండి 2 నుండి 3 కేజీల వరకు గ్యాస్ తీసి మరో కాళీ సిలిండర్లో ఎక్కించి కూడా గ్యాస్ దందా కోనసాగిస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి.. దీనితో వారి దగ్గర నుండి బ్లాక్ లో కొనుగోలు చేసిన వినియోగదారులు ఈ విధంగా కూడా మోసపోతున్నట్లు విశ్వసనీయ సమాచారం..? ఈ విధంగా ప్రైవేట్ వ్యక్తులు ఒకవైపు వినియోగదారుల నుండి పుస్తకాలు తీసుకొని వారిని మోసం చేస్తూ మరో వైపు బ్లాక్ లో కొనుగోలు చేస్తున్న వినియోగదారులు కూడా చాలా మోసపోతున్నట్లు మండల కేంద్రంలో జోరుగా చర్చలు నడుస్తున్నాయి. అధికారులు ఏమి పట్టించుకోకపోవడంతో వారి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తూ మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అన్నట్లుగా తతంగం నడిపిస్తున్నారు. ఇంత తతంగం జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడమే కాకుండా అధికారుల పనితీరుపై మండల ప్రజలు మండిపడుతున్నారు. ఈ అక్రమ గ్యాస్ దందాను అరికట్టని పక్షంలో వారి మాయమాటల్లో పడిన వినియోగదారులు భారీ ఎత్తున మోసపోయే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. అసలు గ్యాస్ దందా పై బోనకల్ మండల కేంద్రంలో ఏం జరుగుతుంది..? గ్యాస్ దందాను అధికారులు అరికట్టలేరా..? లేక ఇలాగే వదిలేస్తారా..? అక్రమ గ్యాస్ దందాను అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారంటూ మండల కేంద్ర ప్రజలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. చర్యలు తీసుకోవలసిన సివిల్ సప్లై అధికారులపై కూడా ప్రజలకు పలు అనుమానాలు వస్తున్నాయి. ఇకనైనా ఆయా శాఖల అధికారులు నిద్ర మత్తు వీడి బ్లాక్ లో గ్యాస్ దందా కొనసాగిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు. అధికారులు స్పందిస్తారా లేదా చూద్దాం.?

# హరీశ్‌రావును కలిసిన ఎర్రుపాలెం బీఆర్ఎస్ నేతలు

- మండలంలో పార్టీ పరిస్థితిపై చర్చ.. 22ఏ భూముల అంశంపై ఆరా



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తన్నీరు హరీశ్‌రావును ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావును శాలువాతో సత్కరించి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావులు కలిసి ఉన్న ఫొటో ఫ్రేమ్‌ను జ్ఞాపికగా అందజేశారు.అనంతరం ఎర్రుపాలెం మండలంలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి, కార్యకర్తల స్థితిగతులు, పార్టీ కార్యక్రమాలపై హరీశ్‌రావు నాయకులతో చర్చించారు. అలాగే మండలంలో 22ఏ భూములకు సంబంధించిన అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా నెలకొన్న పరిస్థితులు, పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా చర్చ జరిగినట్లు నాయకులు తెలిపారు.హరీశ్‌రావును కలిసిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ మండల నాయకులు బొర్రా నరసింహారావు, వేమిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, కూరపాటి నాగేశ్వరరావు, బండారు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## పమ్మి గ్రామంలో మహా అన్నదానం



**ముదిగొండ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి )** ముదిగొండ మండలం పమ్మి గ్రామంలో 6 వ వార్డ్ లో ఉన్న వినాయక మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణపతి పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపూడి బుచ్చి రామయ్య ,గ్రామ సర్పంచ్ వడ్డే మాధవరావు, ఉప సర్పంచ్ పాంజాల రాజేష్ ,జోన్ ఇన్చార్జి పిల్లుట్ల రాఘవ,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బిచ్చాల భిక్షం, ఏపీఎం సత్యనారాయణ ,మాజీ ఎంపీటీసీ వడ్డే శ్రీనివాసరావు ,సీనియర్ నాయకులు ఏలూరి హనుమంతు రావు,నర్సయ్య, షేక్ షోంద్ ముదిగొండ పోలీస్ స్టేషన్ ఏ ఏసై శ్రీనివాస్ రావు ,హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి సన్నిధిలో అన్నదానం

- శ్రీరాములవారి ఆలయంలో ఎస్ఐ ప్రత్యేక పూజలు




**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 20:** వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. సత్యా యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మండల ఎస్ఐ కూచిపూడి జగదీష్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా ఎస్ఐ కూచిపూడి జగదీష్‌మాట్లాడుతూ.. వినాయక నిమజ్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. నిమజ్జన ఊరేగింపుల సందర్భంగా నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని కోరారు. గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

**సేవా కార్యక్రమాలతో యువతకు స్ఫూర్తి....**

సత్యా యూత్ సభ్యులు మాట్లాడుతూ.. వినాయక చవితి సందర్భంగా భక్తులకు అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యువత ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందించవచ్చని తెలిపారు. భవిష్యత్‌లోనూ ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొవ్వూరి పద్మ సత్తిరెడ్డి, కొవ్వూరి సందీప్ రెడ్డి, మావిడాల శ్రవణ్, కొండెం పరమేష్, వినోద్, నవీన్, సతీష్, అశోక్, స్వరాజ్, శ్యామ్, వార్డు సభ్యులు మోటపోతుల పద్మప్రియ, మాగి వెంకన్న, తండ అంజయ్య, పల్లి గోపి, మోటపోతుల సరిత, సత్యా యూత్ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 2 డీజే లపై కేసులు నమోదు

- నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు
- ఎస్సై మాచినేని రవి




**బోనకల్, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో శనివారం రాత్రి జరిగిన వినాయక చవితి నిమజ్జన కార్యక్రమంలో అనుమతు లు లేకుండా ఊరేగింపు కార్యక్రమానికి పెట్టిన రెండు డీజేలపై కేసులు నమోదు చేసినట్లు బోనకల్ ఎస్సై మాచినేని రవి తెలిపారు. డీజే వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదేవిధంగా అన్ని వినాయక చవితి కమిటీ సభ్యులకు డీజేలు పెట్టవద్దని నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎవరైనా తదుపరి జరగబోవు వినాయక నిమజ్జన ఊరేగింపు కార్యక్రమానికి డీజే లు పెట్టినట్లయితే కమిటీ , డీజే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడునని తెలిపారు. పోలీసు వారి నిబంధనలను అతిక్రమించి ఎవరైనా డీజే లు పెడితే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని అన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

## బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో యువ గణేష్ ఉత్సవ కమిటీ వద్ద అన్న ప్రసాద వితరణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** 46వ డివిజన్ లో మూల పంప వద్ద ఏర్పాటు చేసిన యువ గణేష్ ఉత్సవ కమిటీ వారి 13వ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బాణాల అనిత లక్ష్మణ్ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ యువ గణేష్ ఉత్సవ కమిటీ గత 13 సంవత్సరములుగా ఆధ్యాత్మిక తత్వం ఉట్టిపడేలా దైవీక కార్యక్రమాలు నిర్వహిస్తూ డివిజన్లో ఒక మంచి సంప్రదాయాన్ని పాటిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది ఈ యువ గణేష్ ఉత్సవ కమిటీ అని అన్నారు. ప్రతిరోజు ఒక కార్యక్రమం సరస్వతి పూజ కుంకుమ పూజ హోమ పూజ పూలాభిషేకం అన్న ప్రసాద వితరణ ఇలా అనేక రకాల ఆధ్యాత్మిక కార్యక్రమాలతో నిత్యం భక్తులతో అలరారే విధంగా ఈ మండపాన్ని తీర్చిదిద్ది ఈ ప్రాంతానికే ఒక ఆధ్యాత్మిక శోభ తీసుకువచ్చిన ఘనత యువ గణేష్ కమిటీకి దక్కుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ కమిటీ వారు నిర్వహించే ప్రతి కార్యక్రమానికి నా వంతు సహాయ సహకారాలు పెద్ద ఎత్తున అందిస్తానని కార్యక్రమం చేపట్టిన ముందుండి చేదోడు వాదోడుగా నిలబడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు ఘర్షకోటి కిషన్ సూదగాని నరేష్ గర్శకోటి సురేష్,దంతూరి నరేష్ కొత్తపల్లి మహేష్ పసుపులేటి అరవింద్ , కడగంచి అశోక్, సుదగాని వీరభద్రం గవ్వల సంపత్ ,అరూరి నరేష్, అరూరి హరీష్, సిలివేరు మహేష్, గుడిపూడి చరణ్, పుచ్చకాయల విశాల్,కత్తి సాయి తేజ్, పుచ్చకాయల త్రిశ్వంత్ ఊటుకూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## భరణిపాడు పాఠశాలలో విద్యార్థులకు బూట్లు యూనిఫాం పంపిణి

- కాంగ్రెస్ నాయకులు బొంతు మోహన్ రావు

**వేంసూరు సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి** మండలంలోని భరణి పాడు గ్రామంలో పాఠశాల పిల్లలకు బూట్లు యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది అలాగనే అల్పాహారం కానీ పిల్లల బోధన విషయంలో ఆహార విషయంలో యూనిఫామ్ విషయంలో కూడా పిల్లల కోసం ప్రత్యేక నిధులు కేటాయించి పిల్లల్ని రేపటి పౌరులుగా తీర్చిదిద్దడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అందుకోసం మేము పనిచేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు బొంతు మోహన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లలందరికీ కూడా యూనిఫాంలో బూట్లు పంపిణీ చేశారు కాంగ్రెస్ నాయకులు పాఠశాలకు విచ్చేసి పిల్లల భోజనము అల్పాహారం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్స ప్రసాద్ రావు వార్డు మెంబెర్స్ కాంగ్రెస్ నాయకులు అంగన్వాడి టీచర్లు ఆయాలు స్కూలు ప్రధానోపాధ్యాయులు మరియు టీచర్లు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా మర్సకట్ల స్వర్ణాకర్



**మధిర ప్రజా జ్యోతి** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధిగా మధిర మండలానికి చెందిన మర్సకట్ల స్వర్ణాకర్ ను రాష్ట్ర పార్టీ నియమించింది. విద్యార్థి దశ నుండి ఏబీవీపీ నాయకుడిగా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సేవకుడిగా, బిజెపి జిల్లా కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా పూర్తిస్థాయిలో పార్టీకి సేవలు అందించిన మర్సకట్ల స్వర్ణాకర్ ను భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల బిజెపి మధిర మండల మరియు పట్టణ శాఖలు హర్షం వ్యక్తం చేశాయి. బిజెపి మధిర మండల అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి, మధిర టౌన్ అధ్యక్షుడు శివరాజు సుమంత్ మరియు మండల పదాధికారులు, టౌన్ పదాధికారులు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు స్వర్ణాకర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రముఖ న్యూరోసర్జన్ డాక్టర్ కసుకుర్తి జగదీష్ బాబు అకాల మరణం

- ఐఎంఏ ఖమ్మం సంతాపం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మమత మెడికల్ కాలేజ్, హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ న్యూరోసర్జన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం శాఖ మాజీ జనరల్ సెక్రటరీ డాక్టర్ కసుకుర్తి జగదీష్ బాబు అకస్మాత్తుగా, విషాదకర రీతిలో మరణించారు. ఆయన అకాల మరణం పట్ల ఐఎంఏ ఖమ్మం తీవ్ర సంతాపం ప్రకటిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపింది.డాక్టర్ జగదీష్ బాబు మమత మెడికల్ కాలేజ్‌లో విశిష్ట న్యూరోసర్జన్‌గా సేవలు అందించడమే కాకుండా, ఐఎంఏ ఖమ్మం మాజీ జనరల్ సెక్రటరీగా ఎంతో నిబద్ధతతో వ్యవహరించారు. రోగుల సంరక్షణ, విద్యా రంగంలో అత్యుత్తమ సేవలు అందించడంతో పాటు వైద్య సమాజ సంక్షేమానికి ఆయన ఎంతగానో కృషి చేశారు. ఆయన చూపిన నిబద్ధతతో సహచర వైద్యులు,విద్యార్థులు, రోగుల నుంచి విశేషమైన గౌరవ అభిమానాలను సంపాదించుకున్నారు. ఆయన అకాల మరణం వైద్య రంగానికి మరియు ఐఎంఏ ఖమ్మం విభాగానికి తీరని లోటని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ క్లిష్టసమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, విద్యార్థులకు మరియు సహచరులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఐఎంఏ ఖమ్మం నివాళులర్పించింది.